ప్రజాశక్తి

సోమవారం 12 జూన్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

సిద్ధం చేసిన జెవికె కిట్లు

6, 8 లో

సిఎం పర్యటనకు సర్వం సిద్ధం

నేడు క్రోసూరుకు రానున్న ముఖ్యమంత్రి

జెవికె కిట్ల పంపిణీతోపాటు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వార్తలు లోపలి పేజీల్లో

గుంటూరులో నిరసన

అమిత్‌షా పర్యటనకు నిరసన

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ప్రదర్శనలు చేసిన

వామపక్షాలు - రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని ఆగ్రహం

నేడు కౌలురైతు సంఘం రాయబారం

మంగళగిరికి కౌల్దార్లు తరలిరావాలని రైతు సంఘం పిలుపు 8 లో

నేటి నుండి బడిగంట

- మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహణ
- మండుటెండల్లో ఇళ్లకు వెళ్లనున్న విద్యార్థులు
- ముగిసిన బదిలీల జాతర

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

మండుటెండలు, వేడిగాలుల మధ్య ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు సోమవారం నుంచి పున: ప్రారంభం కానున్నాయి. ఈనెల 12 నుంచి 17 వరకు ఉదయం 7.30 గంటల నుంచి 12 గంటలవరకు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల నిర్వాహకులు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. ఈ ఏడాది రోహిణీ కార్తె ముగిసి వారం అవుతున్నా ఇంత వరకు మండుటెండలు తగ్గలేదు.వడగాల్పులు కొనసాగుతున్నాయి. వేడిగాలులతో ప్రజలు

ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

ఉదయం 10 గంటల నుంచి వేడిగాలులు ఉధృతం అవుతున్నాయి. ఇప్పటికీ 42నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అవుతుంది. సోమ వారం కూడా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో తీవ్రమైన వడగాల్పులు ఉంటాయని వాతావరణశాఖ అంచనా వేసింది. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటల తరువాత విద్యా సంస్థల నుంచి విద్యార్థులు ఇళ్లకు వెళ్లాలంటే వడగాల్పుల బారిన పడక తప్పని పరిస్థితి

2లో





విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న మేయర్, తదితరులు

హిందూ కాలేజి జంక్షన్ వద్ద రోశయ్య విగ్రహం

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య రాజకీయ బహుముఖ ప్రజ్ఞాశాలి అని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. ఆదివారం నగరంలోని హిందూ కాలేజీ జంక్షన్ వద్ద రోశయ్య విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో కొణిజేటి రోశయ్యది ప్రత్యేక శైలి అని, విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో కీలక భూమిక పోషించారన్నారు. గుంటూరులో హిందూ కాలేజీలో విద్యాభ్యాసం చేశారని, అందుకే హిందూ కాలేజీ జంక్షన్ వద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేయటానికి స్థలాన్ని పరిశీలిస్తున్నామని తెలియచేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జి.నాగరంగమని రమేష్, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జి.రసూల్, కొత్తపేట శివాలయం ఛైర్మన్ ఎం.సతీష కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్నజనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

'తెనాలిలో జనసేన జెండా ఎగురుతుంది'

ప్రజాశక్తి - తెనాలి

వచ్చే సాధారణ ఎన్నికల్లో తెనాలి నుంచే తను పోటీ చేస్తానని, జనసేన జెండా ఎగరటం ఖాయమని ఆ పార్టీ పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. మాజీ కౌన్సిలర్, సీనియర్ న్యాయవాది హరిదాస్ గౌరీశంకర్ జనసేన పార్టీలో చేరుతున్న సందర్భంగా ఆదివారం నందివెలుగు కూడలి నుంచి రామలింగేశ్వరపేట పుట్ట రాఘవయ్య రైస్ మిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. తొలుత గౌరీ శంకర్ తో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు నాదెండ్ల సమ క్షంలో జనసేనలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మనోహర్ మాట్లాడుతూ ఏ పార్టీని వ్యక్తిగతంగా తాను విమర్శించనని, అభివృద్ధి గురించి మాత్రమే ప్రశ్నిస్తానని అన్నారు. రెండు దఫాలు తనను తెనాలి నుంచి గెలి పించిన ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు. ఈసారి కూడా తెనాలి నుంచి పోటీ చేస్తున్నానని, తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి.వెంకటేశ్వరరావు, నాయకులు బి.రవికాంత్, డి.మధుబాబు, పి.మురళీకష్ణ, జాకీర్ అహ్మద్, టి.వెంకటరమణరావు, ఎ.హరికృష్ణ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లికి చెందిన పారిశుధ్య కార్మికుడు పి.ప్రసాద్ కాలికి గాయమై పనికి వెళ్లలేక ఇంట్లోనే ఉంటున్న విషయం స్థానిక వైసిపి నాయకులకు సమాచారం వెళ్లింది. వారు వెంటనే ఎమ్మెల్యే ఆర్‌కె దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన ప్రసాద్ కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఇ.డేవిడ్‌రాజు, పెదగాలయ్య, బి.అనిల్, ఎం.వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

మంచి జీవన విధానంతో గుండె జబ్బులు దూరం

ప్రజాశక్తి-గుంటూరు

కొన్ని రకాల జీవన విధానాలు, ఆరోగ్య అలవాట్లు దీర్ఘ కాలంలో గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని, వాటిని మార్చుకోవటం ద్వారా గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చని నారాయణ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ జి.ఎస్.శ్రీనివాసరెడ్డి అన్నారు. అరండల్‌పేట అవగాహన కార్యాలయంలో 'గుండె జబ్బులు-జాగ్రత్తలు' అనే అంశంపై ఆదివారం జరిగిన సభకు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గుండె జబ్బులకు షుగర్, రక్తపోటు, దూమపానం, వంశపారంపర్యం వంటివి కారణాలని, మానసిక అనారోగ్యం కూడా ఒక కారణమన్నారు. గుండెకి సంబంధించిన రక్త నాళాల్లో పూడికల శాతం ఎక్కువ ఉంటే స్టంట్, బైపాస్ సర్జరీలు అవసరం అవుతాయని, తక్కువ ఉంటే మందులతో సరిచేయవచ్చని వివరించారు. మనం తీసుకునే ఆహారంలో పీచుపదార్థం ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని, అలా చేస్తే రక్తంలో చక్కెర శాతాన్ని అదుపులో ఉంచుకోవచ్చని సూచించారు. 40 ఏళ్ల తర్వాత ప్రతి ఒక్కరూ ఏడాదికి ఒకసారి గుండె జబ్బులు నిర్ధారణకు స్క్రీనింగ్ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. సాధారంగా గుండె సమస్య అనిపిస్తే ఇసిజి తీయించుకోవాలని, ఇసిజిలో సమస్య ఉన్నట్లు నిర్ధారణ అయితే ఎకో చేయించుకోవాలని, ట్రెడ్‌మిల్ టెస్ట్‌లో అయితే గుండె సమస్య ఇంకా స్పష్టంగా తెలుస్తుందని వివరించారు. ఈ పరీక్షలను బట్టి డాక్టర్ వేయవచ్చా, బైపాస్ చేయాలా అని నిర్ణయిస్తారని, గుండె కొట్టుకునే వేగం తగ్గినా పెరిగినా మన గుండె దగ్గర చర్మం కింద పేజ్ మేకర్ అమరుస్తారని, అది గుండె సాధారణ స్థితిలో కొట్టుకునేలా చేస్తుందని అన్నారు. బలవర్ధకమైన ఆహారం తీసుకుంటూ, శరీరానికి తగిన పని కల్పించాలని, రోజుకి అరగంట నడక

మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాసరెడ్డి

చాలా అవసరమని, శరీర బవురును అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. అనంతరం డాక్టర్ శ్రీనివాసరెడ్డిని అవగాహన సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో టివి సాయిరాం, గాంధీ, ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు.

బిసిల సమస్యలపై పోరుబాట

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

వైసిపిపాలనలో అణచివేతకు గురైన బిసిలకు న్యాయం చేసేందుకు బిసి సమస్యలపై సోమవారం నుంచి జిల్లా, మండల, గ్రామ స్థాయిలో పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు టిడిపి జిల్లా బిసి విభాగం అధ్యక్షులు వేముల కొండ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం టిడిపి జిల్లా కార్యాలయంలో బిసి సాధికారసమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి నాలుగేళ్ల పాలనలో బీసీలకు జరిగిన అన్యాయం, అవమానాలు, సామాజిక ఆర్థిక రాజకీయ అవస్తల్ని ప్రశ్నిస్తూ ప్రతి బీసీ నాయకుడు పని చేయాలని సూచించారు. ఈనెల 12వ తేదీ నుండి సామాజిక వర్గాల వారీగా జిల్లా, నియోజకవర్గ, గ్రామ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో బీసీల సమస్యలపై గళం విప్పాలని... బీసీ విభాగం, బీసీ సాధికార సమితి కార్యక్రమాలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయాలనీ అన్నారు.

ప్రసంగిస్తున్న వేములకొండ శ్రీనివాస్

పిడపర్రులో దళితులపై దాడి

కొల్లిపర పోలీసుస్టేషన్ ఎదుట బాధితుల బైఠాయింపు

ప్రజాశక్తి-కొల్లిపర

చెరువులో మట్టి తవ్వకాలను అడ్డుకున్న దళితులపై వైసిపి నేతలుదాడి చేసిన ఘటన ఆదివారం సాయంత్రం కొల్లిపర మండలం పిడపర్రులో జరిగింది. బాధితుల కథనం ప్రకారం పిడపర్రు చెరువులో వైసిపి నేతలు అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తున్నారు. చెరువులో మట్టి తవ్వుకుని విక్రయిస్తుండగా ప్రశ్నించిన వారిపై దురుసుగా ప్రవర్తించారు. మాటమాట పెరిగి దాడికి పాల్పడ్డారు. తమపై దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ దళితులు సోమవారంరాత్రి కొల్లిపర పోలీసు స్టేషన్ ఎదుట బైఠాయించారు. తమపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని బాధిత దళితులు డిమాండ్ చేశారు.

గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

విద్యార్థులతో పాటు పెద్దలు కూడా గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ కార్యదర్శి పి.సాంబశివరావు కోరారు. స్థానిక శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో పది రోజుల నుంచి జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చరిత్రకు సంబంధించి అనేక విషయాలు తెలుసుకోవడానికి గ్రంథాలయాలు ఉపయోగపడతాయని తెలిపారు. పుస్తక పఠనం ద్వారా మేధోశక్తి పెరుగుతుందని చెప్పారు. జ్ఞాన సముపార్జన కోసం ప్రతిఒక్కరూ పుస్తకం చదివే అలవాటు అలవర్చుకోవాలన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎస్‌కె నాగూర్‌బాషా పాల్గొన్నారు.

నేటి నుండి ఒంటిపూట బడులు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణం, మండలంలో సోమవారం నుంచి ఒంటిపూట బడులు నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ ఓ ప్రకటనలో తెలిపారు. ఎండలు తీవ్రంగా ఉండటంతో వారం రోజుల పాటు ఒంటిపూట బడులు నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించినట్లు తెలిపారు. ఉదయం 7.30 నుంచి 11.30 గంటల వరకు పాఠశాలలు పని చేస్తాయని చెప్పారు.

అధికారం కోసం టిడిపి శ్రేణుల ప్రార్ధనలు

ప్రజాశక్తి-తాడేపల్లి

రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావాలని తాడేపల్లికి చెందిన యువకులు నాగపట్నం వెళ్లి వేళంగిని మాత ఎదుట ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు డి.జ్యోతిబస్, టి.సురేంద్ర, ఆర్.కిరణ్, మధు, విజయ పాల్గొన్నారు.

నేటి నుండి బడిగంట

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పడుతోంది. సాయంత్రం వరకు పాఠశాలను కొనసాగించి మధ్యాహ్న భోజనం, ఇతర శీతల పానియాలు అందించి ఉంటే బాగుండేదని పలువురు తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. మధ్యాహ్నం 12 గంటల తరువాత విద్యార్థులకు ఇళ్లకు తీసుకు వెళ్లడానికి తల్లిదండ్రులు ఎండలోనే పాఠశాలల వద్దకు రావాల్సి ఉంది. ఒక ఊరునుంచి మరొక వూరుకు బస్సులో వెళ్లే విద్యార్థులు కూడా వడగాలి బారినపడే ప్రమాదం లేకపోలేదంటున్నారు. ఎండల తీవ్రత ను దృష్టిలో పెట్టుకుని శెలవులను మరో 10 రోజులు పొడిగించాలని ఉపాధ్యాయ సంఘాల వినతిని ప్రభుత్వం పట్టించుకోవడంలేదు.

నేటి నుంచి హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు చేరికలు

చాలా ఏళ్ల తరువాత విద్యా సంవత్సరం ప్రారంభంకు ముందే బదిలీల ప్రక్రియ ముగించారు. అయితే ఈ ప్రక్రియ మరికొద్దిరోజుల ముందు ముగించి ఉంటే బాగుండేదని కానీ ఈనెల 10 వతేదీ రాత్రి వరకు కొనసాగించారని ఉపాధ్యాయులు వాపోయారు. బదిలీల ఉత్తర్వులు చాలా మందికి శని, ఆదివారాల్లో అందాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని కేడర్లలో కలిపి 3350 మంది ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. వీరిలో 285 మంది ప్రధానోపాధ్యాయులు ఉన్నారు. ఇప్పటికే ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న 243 మందితో పాటు సీనియర్ అసిస్టెంట్‌లుగా పనిచేస్తున్న మరో 42 మంది ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతిపొందారు. మొత్తంగా 285 పాఠశాలలకు కొత్త ప్రధానోపాధ్యాయులు సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. వివిధ కేటగిరిలో 2938 మంది రిక్వెస్టు బదిలీలు కోరుకున్నారు. వీరిలో దాదాపు వెయ్యి మంది వరకు బదిలీ అయ్యారు.

మండలాలకు చేరని పాఠ్యపుస్తకాలు

జెవికె కిట్లతోపాటు పాఠ్యపుస్తకాలు కూడా కలిపి పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్ని ఒకపండగలా చేయాలని డిఇవోలు, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్‌లను ఆదేశించింది. ఉమ్మడి జిల్లాకు 30 లక్షల పాఠ్యపుస్తకాలు అవసరం కాగా 28 లక్షలు వచ్చినట్టు చెబుతున్నారు. కానీ కొన్ని సబ్జెక్టుల పుస్తకాలు రాలేదని చెబుతున్నారు. జిల్లాకు వచ్చిన పుస్తకాలు ఇంకా మండల కేంద్రాలకు కూడా చేరలేదు. ఈనెలాఖరు వరకు జెవికె కిట్ల పంపిణీ ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అలాగే ఉమ్మడి జిల్లాకు ఆరున్నర లక్షల వరకు జెవికె కిట్లు అవసరం కాగా ఇంకా నాలుగు లక్షలు మాత్రమే జిల్లాలకు వచ్చాయని సమాచారం.

అమరావతి కోసం రైతుకూలీ పాదయాత్ర

ప్రజాశక్తి - తుళ్లూరు

అమరావతి రాజధాని రైతులకు మద్దతుగా రైతు కూలీ చేపట్టిన పాదయాత్ర ఆదివారం సాయంత్రానికి తుళ్లూరు చేరుకుంది. రైతు కూలీ చింతల నారాయణకు రైతు దీక్షా శిబిరం వద్ద రైతులు, మహిళలు, రైతు కూలీలు స్వాగతం పలికారు. నంద్యాల జిల్లా చిన్న దేవళాపురం నుంచి అమరావతి రాజధానికి నారాయణ పాదయాత్ర చేశారు. భగభగ మండుతున్న ఎండల్లో 9 రోజుల పాటు సుమారు 300కిలో మీటర్లు పైగా నారాయణ పాదయాత్ర సాగింది. నారాయణ దీక్షా శిబిరంలో రైతులతో కలిసి జై అమరావతి నినాదాలు చేశారు. నంద్యాల జిల్లా చిన్న దేవళాపురానికి చెందిన తాను రైతు కూలీనని, అమరావతి రాజధాని నిర్మాణం కోసం రైతులు, మహిళలు చేస్తున్న ఉద్యమంపై ప్రభుత్వ అణచివేత, దౌర్జన్యం తనను కలచి వేసిందని నారాయణ చెప్పారు. ప్రధానంగా మహిళలపై లాఠీఛార్జి, అరెస్టులు చేయడం చూసి ఆవేదనకు గురయ్యానన్నారు. 70 ఏళ్ల వయసులో పాదయాత్ర ఏమిటంటూ కుటుంబ సభ్యులు అభ్యంతరపెట్టారని, అయి నా వెనుకాడలేదని అన్నారు. పాదయాత్ర నీకు అవసరమా.. అంటూ కొన్ని ప్రాంతాల్లో వైసిపికి చెందిన కొంతమంది అడ్డుకునేందుకు యత్నించారని చెప్పారు. ఈ సందర్భంగా నారాయణను రైతులు, మహిళలు సత్కరించారు. రాష్ట ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించాలని, కోర్టు తీర్పును గౌరవించాలని, బిల్డ్ అమరావతి - సేవ్ ఆంధ్రప్రదేశ్ అని రైతులు, మహిళలు, రైతు కూలీలు చేస్తున్న దీక్షలు ఆదివారంతో 1272వ రోజుకు చేరాయి. తుళ్లూరు, నెక్కల్లు, అనంతవరం, వెలగపూడి, మందడం, వెంకటపాలెం తదితర గ్రామాల్లో దీక్షలు సాగాయి. అమరావతి వెలుగు కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులు వెలిగించారు.

పాదయాత్ర చేస్తున్న రైతు కూలీ నారాయణ, తుళ్లూరు రైతు దీక్షా శిబిరంలో నారాయణకు సత్కారం

మెట్టగుడిపాడులో వరుస చోరీలు

ప్రజాశక్తి-రెంటచింతల

రెంటచింతల మండలంలోని మెట్టగుడిపాడులో శనివారం రాత్రి వరస చోరీలు జరిగాయి. ఈ చోరీలన్నీ ఒకే ప్రాంతంలో జరగడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. సమాధానపేట రోడ్డులోని ఆంజనేయ స్వామి ఆలయంలోని హుండీని పట్టుకెళ్లారు. అందులోని డబ్బును తీసుకుని, సమీపంలో ఉన్న పొలాల్లో ఆ హుండీని పడవేశారు. అక్కడే ఉన్న ఒక షాపులో రూ.50 వేలు, కిల్లి బంకులో 10 లీటర్ల పెట్రోల్, పది వేల రూపాయల నగదును తస్కరించారు. బాధితులు ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఈదురు గాలులతో విద్యుత్ శాఖకు రూ.10 లక్షల నష్టం

విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చర్యలు పూర్తి

ప్రజాశక్తి-తెనాలి

ఈదురు గాలులకు విద్యుత్ శాఖకు దాదాపు పది లక్షల మేర నష్టం వాటిల్లిందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వివి చిరంజీవి ఆదివారం అన్నారు. శనివారం రాత్రి వీచిన ఈదురుగాలులకు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో దాదాపు 40 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయ అన్నారు. వెంటనే శాఖపరంగా స్పందించి 20 మంది విద్యుత్ సిబ్బంది, వారికి అదనంగా మరో 20 మంది కాంట్రాక్ట్ సిబ్బందితో 24 గంటలలో విద్యుత్ మరమ్మతులు పూర్తి చేశామని చెప్పారు. ఇంకా ఎక్కడైనా మరమ్మతులు ఉన్నట్లయితే అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి విద్యుత్ శాఖకు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

మరమ్మతులు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

ఇన్సూరెన్స్ కార్డులు అందచేస్తున్న సేవ్‌యు సంస్థ ప్రతినిధులు

వియ్‌ఆర్ విత్‌యూ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక బిఆర్ స్టేడియంలో వియ్ ఆర్ విత్‌యు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి యువ నుంచి మంచి స్పందన వచ్చిందని, 74 యూనిట్స్ రక్తం చేసేకరించినట్లు నిర్వాహకులు తెలియజేశారు. రక్తదానం చేసిన అందరికీ సేవ్ యూ సంస్థ తరపున రూ.3 లక్షల ప్రమాద బీమా వర్తించే ఇన్సూరెన్స్ కార్డు అంద జేశారు. అనంతరం వాలంటీర్లు, యువత సహకారంతో రక్తదానంపై అవ గాహన కోసం ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. విఆర్ విత్ యూ ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అయ్యప్ప, శ్రవంత్, జ.యశ్వంత్, షరీన్ పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథా లయంలో ఆదివారం వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సమావేశం నిర్వహించినట్లు గ్రంథా లయ అధికారి ఎన్. వెంకటేశ్వరరావు ఒక ప్రక టనలో తెలిపారు. 08-05-2023 నుండి 11-06-2023 వరకు వేసవి విజ్ఞాన శిబి రాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ముగింపు సమావేశంలో 23 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని, శిబిరం ప్రారంభం నుండి నేర్చుకొన్న విషయాలను వారితో తిరిగి చెప్పించినట్లు తెలిపారు. సమావేశంలో శిక్షణ ఇచ్చిన అధ్యాపకులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తూటుకాడ, గుర్రపుడెక్క తొలగింపునకు టెండర్లు స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

నీటిపారుదల శాఖ పరిధిలో, గుంటూరు ఛానల్ ప్రారంభం నుంచి 47 కిలోమీటర్ల వరకూ నాచు, తూటుకాడ, గుర్రపు డెక్క తొలగించటానికి గత 25న, జూన్ 7వ తేదీన పిలిచిన రూ.124.30 లక్షల విలువ చేసే ఏడు టెండర్లను గతేడాది జరిగిన ఇబ్బందుల దృష్ట్యా పరిపాలన కారణాలతో సదరు పనులను రెండో సారి(రీకాల్) పిలుపుస్తున్నట్లు నీటిపారుదల శాఖ ఎగ్జి క్యూటివ్ ఇంజినీరు ఎన్‌కెవి ప్రసాద రావు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు వెబ్‌సైట్‌లో ఈ నెల 17వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకూ అందుబాటులో ఉంటాయని, ఆసక్తి గల వారు సకాలంలో స్పందించి, www.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. టెండర్లు 17వ తేదీ సాయంత్రం 6 గంటలకు తెరవబడతాయన్నారు.

ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
IA 1018/2022 DOP 71/2021

చేజర్ల మురళి ...పిటిషనరు

వర్సెస్

చేజర్ల స్వాతి ...రెస్పాండెంట్

టు

చేజర్ల స్వాతి, భర్త చేజర్ల మురళి, తలగాయపాలెం, కాకుమాను మండలం, గుంటూరు జిల్లా.

నోటీసు

పై తెలిపిన కోర్టు వారి ఎదుట పై తెలిపిన పిటిషనరు పై తెలిపిననెంబరు న పిటిషన్ను మెయిన్ డిఓపి 71/2021 ను డిఫాల్ట్ కింద డిస్ మిస్ చేయబడినందున రిస్టోరేషన్ కోరుచూ ఆర్డర్ 9 రూల్ 9 సిపిసి కింద దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం తేది: 21.06.2023కి వాయిదా అయివున్నది. ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్నను మీరు తేదీ: 21.06.2023న ఉదయం 10:30 కి పై కోర్టు వారి ఎదుట హాజరపడి మనవి చేసుకొనవలెను లేనియెడల మీ పరోక్షమందు పై పిటిషన్ తీర్మానం చేయుదురు అని తెలుసుకునేది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది 10.06.2023

ఇట్లు
పోకల వెంకటేశ్వర్లు
పిటిషనర్ తరపు న్యాయవాది,
ఒంగోలు

ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
IA 1017/2022 DOP 71/2021

చేజర్ల మురళి ...పిటిషనరు

వర్సెస్

చేజర్ల స్వాతి ...రెస్పాండెంట్

టు

చేజర్ల స్వాతి, భర్త చేజర్ల మురళి, తలగాయపాలెం, కాకుమాను మండలం, గుంటూరు జిల్లా.

నోటీసు

పై తెలిపిన పిటిషనరు పై తెలిపిన కోర్టు వారి ఎదుట పై తెలిపిన నెంబరు పిటిషన్ను మెయిన్ డిఓపి 71/2021 ను డిఫాల్ట్ కింద డిస్ మిస్ చేయబడినందున రిస్టోరేషన్ కోరుచూ పిటిషను దాఖలు చేయటలో జరిగిన 116 రోజులు ఆలస్యమును క్షమించమని దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం తేది: 21.06.2023 కి వాయిదా అయివున్నది ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్నను మీరు తేదీ: 21.06.2023న ఉదయం 10:30 కి పై కోర్టు వారి ఎదుట హాజరుపడి మనవి చేసుకొనవలెను లేనియెడల మీ పరోక్షమందు పై పిటిషన్ తీర్మానం చేయుదురు అని తెలుసుకునేది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది 10.06.2023

ఇట్లు
పోకల వెంకటేశ్వర్లు
పిటిషనర్ తరపు న్యాయవాది,
ఒంగోలు

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు అయిన 1) శ్రీ కళ్ళం సుందరరామిరెడ్డి, తండ్రి : కళ్ళం సాంబిరెడ్డి, వయస్సు సుమారు 72 సం॥లు, 2) కళ్ళం లక్ష్మారెడ్డి, తండ్రి కళ్ళం సాంబిరెడ్డి, వయస్సు సుమారు 68 సం॥లు 3) కళ్ళం కోటిరెడ్డి తండ్రి సాంబిరెడ్డి, వయస్సు సుమారు 66 సం॥లు పై ముగ్గురి చిరునామా : నూతక్కి శివారు కొత్తపాలెం గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్. 4) రావుల నారాయణమ్మ, భర్త : బసివిరెడ్డి, వయస్సు సుమారు 70 సం॥లు చిరునామా : నూతక్కి గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరుజిల్లా. 5) భవనం మంజులతారెడ్డి @ చిలకమ్మ, భర్త: శివారెడ్డి వయస్సు సుమారు 64 సం॥లు, చిరునామా : విజయరాయి, పెదవేగి మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి సంజాయిషీపై ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, పై తెలుపబడిన నా క్లయింట్లకు తండ్రిగారయిన శ్రీ కళ్ళం సాంబిరెడ్డి తండ్రి: కళ్ళం వెంకటరెడ్డి @ రత్తారెడ్డి వయస్సు సుమారు 87 సం॥లు, చిరునామా : నూతక్కి శివారు కొత్తపాలెం గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్. ఆయనకు చెందిన దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి తేది : 2015వ సంవత్సరం డిసెంబర్ నెల 10వ తేదీన ఆయనకు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములందు గల దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి నా క్లయింట్లకు చెందులాగున వీలునామాను వ్రాసి సదరు వీలునామాకు ఎటువంటి మార్పులు చేయకుండా, రద్దు పరచకుండా అదే ఆయన యొక్క చివరి వీలునామాగా వుంచి దినము 2023వ సంవత్సరం, మార్చినెల 28వ తేదీన మరణించియున్నారు. సదరు వీలునామా రీత్యా నా క్లయింట్స్‌కు సంక్రమించిన దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని నేటి వరకు నా క్లయింట్సు సర్వ స్వాధీన సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు. ఇట్టి స్థితిలో దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి అన్ని ప్రభుత్వ రికార్డులలో నా క్లయింట్లు పేరున మార్చుకొనుటకు నిర్ణయించుకొని వున్నారు. కావున ఈ విషయమునకు సంబంధించి ఎవరికైనా న్యాయబద్ధమైన అభ్యంతరములు వున్న యెడల ఈప్రకటన వెలువడిన 10 రోజుల లోగా లిఖిత పూర్వకంగా తెలియపరచ వలెను. తరువాత వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్సును ఏ విధముగాను బైండ్ చేయజాలవు.

షెడ్యూల్స్

షెడ్యూల్-ఎ : గుంటూరుజిల్లా, మంగళగిరి సబ్ డివిజన్ ఇలాకా, మంగళగిరి మండలం, నూతక్కి గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన నూతక్కి గ్రామము తాలూకు డివిజన్ నెం. 227-1 రు య.7.14 సెంట్లు మింజుమలె య.0.39 1/2 సెంట్లు స్థిరాస్తి శేరి మెరక భూమి హద్దులు :
తూర్పు : కళ్ళం రామశేషిరెడ్డి గారి భూమి హద్దు దక్షిణం : జాయింటు కరెంటు నీళ్ళ కాలువ కొంత వరకు బావి స్థలము కొంతవరకు హద్దు. పడమర : భీమిరెడ్డి సుబ్బారెడ్డి గారి తాలూకు భూమి ఉత్తరం : ఈ వీలునామా ద్వారా నీకు సోదరుడు అయిన కళ్ళం లక్ష్మారెడ్డికి చెందవలసిన బి-షెడ్యూలు దాఖలా ఆస్తి హద్దు.
షెడ్యూల్-బి : గుంటూరుజిల్లా, మంగళగిరి సబ్ డివిజన్ యిలాకా మంగళగిరి మండలం, నూతక్కి గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన నూతక్కి గ్రామము తాలూకు డివిజన్ నెం. 227-1రు, య.7.14 సెంట్లు మింజుమలె య.0.39 1/2 సెంట్లు స్థిరాస్తి శేరి మెరక భూమికి హద్దులు :
తూర్పు : కళ్ళం రామశేషిరెడ్డి గారి భూమి హద్దు దక్షిణం : ఈ వీలునామా ద్వారా నీకు సోదరుడు అయిన కళ్ళం సుందరరామిరెడ్డికి చెందవలసిన ఎ-షెడ్యూల్ దాఖలా ఆస్తి హద్దు పడమర : భీమిరెడ్డి సుబ్బారెడ్డి గారి తాలూకు భూమి హద్దు. ఉత్తరం : ఈ వీలునామా ద్వారా నీకు సోదరుడు అయిన కళ్ళం కోటిరెడ్డికి చెందవలసిన సి-షెడ్యూల్ దాఖలా ఆస్తి హద్దు
షెడ్యూల్-సి : 1వ అయిటమ్ : గుంటూరుజిల్లా, మంగళగిరి సబ్ డివిజన్ ఇలాకా, మంగళగిరి మండలం, నూతక్కి గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన నూతక్కి గ్రామము తాలూకు డి.నెం. 227-1రు య.7.14 సెంట్లు మింజుమలె య.0.40 సెంట్లు స్థిరాస్థి శేరీ మెరక భూమి హద్దులు
తూర్పు: కళ్ళం రామశేషిరెడ్డి గారి భూమి హద్దు దక్షిణం : ఈ వీలునామా ద్వారా నీకు సోదరుడు అయిన కళ్ళం లక్షామరెడ్డికి చెందవలసిన బి-షెడ్యూల్ దాఖలా ఆస్తి హద్దు పడమర : భీమిరెడ్డి సుబ్బారెడ్డి గారి తాలూకు భూమి హద్దు ఉత్తరం : సర్కారు డొంక హద్దు
2వ అయిటమ్ :- గుంటూరుజిల్లా, మంగళగిరి సబ్ డివిజన్ ఇలాకా, మంగళగిరి మండలం, నూతక్కి గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన నూతక్కి గ్రామము తాలూకు డి.నెం. 236రు య.14.20 సెంట్లు మింజుమలె య.0.96 సెంట్లు స్థిరాస్థి శేరీ మెరక భూమి హద్దులు
తూర్పు : కళ్ళం సత్యనారాయణరెడ్డి వగైరాల భూమి హద్దు దక్షిణం : భీమిరెడ్డి జయభారతరెడ్డి గారి భూమి హద్దు పడమర : అనుముల మాధవరెడ్డి గారి భూమి హద్దు ఉత్తరం : కళ్ళం రఘునాథరెడ్డి గరాఇ భూమి హద్దు
3వ అయిటమ్ : గుంటూరుజిల్లా, మంగళగిరి సబ్ డివిజన్ ఇలాకా, మంగళగిరి మండలం, నూతక్కి గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన నూతక్కి గ్రామము తాలూకు డి.నెం. 295రు య.9.05 సెంట్లు మింజుమలె య.0.19 సెంట్లున్ను, నూతక్కి గ్రామ 5వ వార్డు, డోర్ నెం. 5-180 రుగా శ్రీ సాంబశివ రైస్ అండ్ ఫ్లోర్‌మిల్లు అను నామధేయము గల రైస్‌మిల్లునకు హద్దులు :
తూర్పు : అన్నపురెడ్డి రమేష్‌రెడ్డి గారి భూమి దక్షిణం : కళ్ళం లక్ష్మారెడ్డి గారి ఆస్తి హద్దు
పడమర : సర్కారు రోడ్డు హద్దు ఉత్తరం : వాగు పోరంబోకు హద్దు
ఈ హద్దుల మధ్య య.0.19 సెంట్లు మరియు సదరు స్థలములో నిర్మించియున్న సాంబశివ రైస్ అండ్ ఫ్లోర్‌మిల్లు అను నామధేయము గల రైస్‌మిల్లు నందు గల యావద్విశిష్ట సామాగ్రిలో నాకు గల జాయింటున 1/4వ వంతు హక్కుతో సహా.
షెడ్యూల్-డి : గుంటూరు జిల్లా, దుగ్గిరాల సబ్ డివిజన్ యిలాకా, దుగ్గిరాల మండలం, శృంగారపురం గ్రామపంచాయతీ ఏరియాలో చేరిన శృంగారపురం గ్రామము తాలూకు సర్వే నెం. 54/3ఎరు దాఖలా య.0.46 సెంట్లు స్థిరాస్తి శేరి మాగాణి భూమికి హద్దులు :
తూర్పు : మల్లంపాటి మేఘన గారి భూమి హద్దు దక్షిణం : పి.డబ్ల్యు.డి. వారి మురుగు కందకము హద్దు
పడమర : కుర్రె తేజ కృష్ణ గారి భూమి హద్దు ఉత్తరం : ఈ వీలునామా ద్వారా భవనం మంజులతారెడ్డి గారికి చెందజేసిన ఇ-షెడ్యూలు దాఖలా బూమి యీ హద్దుల మధ్య 0.46 సెంట్లు స్థిరాస్తి శేరీ మాగాణి భూమిన్నీ, సదరు భూమికి గల కరెంటు సర్వీసు, బోరు, మోటారు, వగైరాలతో ఈ భూమికి గల దామాషా హక్కులుతో సహా సహాయున్ను, మరియు సదరు భూమికి లోగా వున్న మామూలు పంటబోదెకాలువ హక్కులున్ను, పాత రివాజు నడవ, దారి, యీజ్‌మెంట్ హక్కులతో సహా.
షెడ్యూల్-ఇ : గుంటూరు జిల్లా, దుగ్గిరాల సబ్ డివిజన్ ఇలాకా దుగ్గిరాల మండలం, శృంగారపురం గ్రామపంచాయతీ ఏరియాలో చేరిన శృంగారపురం గ్రామం తాలూకు సర్వే నెం. 54/3ఎరు దాఖలా య.0.21 సెంట్లున్నూ, సర్వే నెం. 52/4 రు దాఖలా య.0.25 సెంట్లున్నూ, వెరశి భూమిపై ఏకఖండముగా వుండివున్న య.0.46 సెంట్లు స్థిరాస్థి శేరీ మాగాణి భూమి హద్దులు
తూర్పు : మల్లంపాటి మేఘనగారి భూమి హద్దు, దక్షిణం : ఈ వీలునామా ద్వారా రావుల నారాయణమ్మగారికి చెందజేసిన డి-షెడ్యూల్ దాఖలా భూమి హద్దు, పడమర : కుర్రె తేజకృష్ణ గారి భూమి హద్దు
ఉత్తరం: కొత్తపాలెం, కోదండరామాలయం భూమి కొంతవరకు, కళ్ళం కోటిరెడ్డిగారి భూమి కొంతవరకు హద్దు.
యీ సదరు భూమికి గల కరెంటు సర్వీసు, బోరు, మోటారు వగైరాలతో ఈ భూమికి గల దామాషా హక్కులతో సహాయున్ను, మరియు సదరు భూమికి లోగా వున్న మామూలు పంట బోదెకాలువ హక్కులున్ను, పాత రివాజు, నడవ, దారి, యీజ్‌మెంట్ హక్కులతో సహా.

అన్నపురెడ్డి వెంకటరెడ్డి, న్యాయవాది
నూతక్కి గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరుజిల్లా. - 522303. సెల్ : 9490119779

వంచించిన వారే ఎలా వస్తారు?

కేంద్ర హోమ్ శాఖ మంత్రి పర్యటనపై వామపక్షాల నిరసన

ప్రజాశక్తి - చిలకలూరిపేట

'అమిత్ షా.. గోబ్యాక్..' అంటూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకుండా వంచించిన బిజెపి నాయకులు రాష్ట్రంలో ఎలా అడుగుపెడతారని సిపిఎం, సిపిఐ నాయకులు ప్రశ్నించారు. స్థానిక ఎన్.ఆర్.టి సెంటర్ లోని అల్లూరి సీతా రామరాజు విగ్రహం వద్ద ఆదివారం నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర హోమ్ శాఖా మంత్రి అమిత్‌షా రాష్ట్ర పర్యటనను నిరసిస్తూ ఈ ఆందోళన చేపట్టామన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, విభజన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. రాజధానికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని, విశాఖ రైల్వే జోన్, పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేసిందని, రాష్ట్రానికి జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టు విషయంలోనూ నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని అన్నారు. కేంద్రంలో మోడీ విధానాలనే రాష్ట్రంలో అవే విధానాలనే జగన్ అనుసరిస్తున్నారని విమర్శించారు. హక్కుల కోసం ప్రతిపక్ష పార్టీలు కూడా పోరాడటం లేదని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తున్న వామపక్ష పార్టీలపై బిజెపి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. కేంద్రంలో బిజెపిని, రాష్ట్రంలో వైసిపిని ఓడించాలని పిలుపు నిచ్చారు.

ఏడాదిలో యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన అధికారంలోకి వచ్చిన బిజెపి, గడిచిన తొమ్మిదేళ్లలో మూడు కోట్ల ఉద్యోగాలను ఊడగొట్టిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, ప్రజాస్వామ్య చరిత్రలో మునుపెన్నడూ చూడని చీకటి రోజులను దేశ ప్రజలు చూస్తున్నారని విమర్శించారు. లౌకిక, ప్రజాస్వామ్య శక్తులు మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి ఎన్.రామసుబ్బాయమ్మ, సిపిఎం పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, ఫ్యరోజ్, ఎం.విల్సన్, సిపిఐ టి.బాబురావు, షేక్ సుభాని, పి.రామారావు, శివకుమార్, లలితకుమారి, కొండలరావు, చౌటుపల్లి నాగేశ్వరరావు, వి.కొండలరావు పాల్గొన్నారు.

చిలకలూరిపేటలోని ఎన్.ఆర్.టి సెంటర్ లోని అల్లూరి సీతా రామరాజు విగ్రహం వద్ద వామపక్షాల నిరసన

వి.రెడ్డిపాలెంలోని ఎపి మోడల్ స్కూల్ వద్ద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

ముగిసిన ఆరో తరగతి ప్రవేశపరీక్ష

ప్రజాశక్తి - నరసరావుపేట

రొంపిచర్ల మండలం వి.రెడ్డిపాలెంలోని ఎపి మోడల్ స్కూల్‌లో ఆదివారం 6వ తరగతి ప్రవేశ పరీక్ష జరిగింది. రొంపిచర్లతో పాటు నకరికల్లు, ఈపూరు తదితర మండలాల నుండి మొత్తం 203 మంది విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోగా 185 మంది హాజరయ్యారు. 95 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించిన ప్రిన్సిపాల్ బి.రవినాయక్ మాట్లాడుతూ 6వ తరగతి ప్రవేశపరీక్ష ఐదో తరగతిలో ఉన్న అన్ని సబ్జెక్టులలో సిలబస్‌కు సంబంధించి 100 మార్కులకు నిర్వహించినట్లు చెప్పారు. ఒఎంఆర్ సీట్ విధానంలో ఈ పరీక్ష జరిగిందని, విద్యార్థుల జవాబు పత్రాలను హెడ్ ఆఫీసుకు పంపితే, అక్కడ వాటిని దిద్దడం జరుగు తుందని వివరించారు. ప్రవేశ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం తమ పాఠశాలలో సీట్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రం ఈపూరు ఏపీ మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి ప్రవేశ పరీక్షలు స్థానిక కేజీబీవీ పాఠశాలలో ఆదివారం నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వల్లెపు శ్రీను తెలిపారు. 76 మంది విద్యార్థులు దరఖాస్తు చేయగా 73 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. పాఠశాలలో ఆరవ తరగతి లో చేరేందుకు 100 సీట్లు ఉన్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి-రెంటచింతల

మండలంలోని జెట్టిపాలెంలోని మోడల్ స్కూలులో ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు ప్రిన్సిపాల్ కె.పాపయ్య తెలిపారు. 68 మంది విద్యార్థులు దరఖాస్తు చేయగా, 31 మంది హాజరైనట్లు తెలిపారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

అనాథాశ్రమం నూతన భవనం ప్రారంభం

ప్రజాశక్తి - మాచర్ల

స్వామి వివేకానంద ట్రస్ట్ అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని, నిర్వాహకులు మెట్టు గోవిందరెడ్డి కృషి కొనియాడ తగిందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. వివేకానంద అనాథ ఆశ్రమం నూతన భవనాన్ని ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలు నిర్వహిస్తున్న వారిలో గోవిందరెడ్డిని ప్రథమంగా చెప్పుకోవచ్చని. ఆయన సేవలు ఎంతోమందికి మేలు చేస్తున్నాయన్నారు ఆశ్రమం అవసరాల కోసం తాను ఎప్పుడు అందుబాటులో ఉంటానని, తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్, చెన్నకేశవ స్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్ నాగేశ్వరరావు హాజరయ్యారు.

గోకనకొండలో అక్రమ క్వారీయింగ్ ఆపండి

కలెక్టర్, జిల్లా మైనింగ్ అధికారులకు బాధితుల కమిటీ కన్వీనర్ ఫిర్యాదు

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని గోకనకొండలో స్వస్తిక్ ఎక్స్‌పోర్ట్స్ పేరిట చేస్తున్న అక్రమ క్వారీయింగ్ ను తక్షణమే నిలిపి వేయాలని గోకనకొండ క్వారీ బాధితుల కమిటీ కన్వీనర్ గద్దల మరియబాబు డిమాండ్ చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, జిల్లా మైనింగ్ అధికారులకు రాత పూర్వకంగా శనివారం ఫిర్యాదు చేశారు. అక్రమ క్వారీ యింగ్‌ను వెంటనే నిలుపుదల చేసి గ్రామంలోని ఎస్సీ బీసీ కాలనీవాసులకు రక్షణ కల్పించాల్సిందిగా కోరారు.

ప్రకాశం జిల్లా అద్దంకి ప్రాంతానికి చెందిన కోట శ్రీనివాసరావు ఈ క్వారీ ఎండి అని, గ్రామ సర్వే నెంబర్ 418, ప్రభుత్వ భూమిలో భారీ యంత్రాలతో, వంద లాది లారీలతో నిత్యం పేలుడు సామాగ్రితో గ్రానైట్ ను వెలికి తీస్తున్నారని అన్నారు. వైసిపికి చెందిన శ్రీని వాసరావును ఇటీవలే ఆ పార్టీ నుండి సస్పెండ్ చేశారని, అయినప్పటికి తాను ఆ పార్టీకి చెందినవాడేనని చెప్పుకుంటూ మైనింగ్ అధికారులను బెదిరిస్తూ, వ్యవ సాయ పొలా లకు వెళ్లే దారులను తవ్వి వేస్తున్నారని ఆరోపించారు. క్వారీలో పేలుడు పదార్థాలను వాడటం వలన ఆ శబ్దా లకు సమీపంలోని ఎస్సీ, బీసీ, కాలనీల్లోని నివాస గృహాలకు ప్రమాదం వాటిల్లే ఆస్కారం ఉందని అన్నారు. అక్రమ క్వారీ అక్రమంగా నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, దానిని మూసి వేయించాలని డిమాండ్ చేశారు.

'మెజార్టీ సీట్లకు ఆ మేనిఫెస్టో చాలు'

ప్రజాశక్తి - రెంటచింతల

చంద్రబాబు నాలుగో సారి సిఎం అయ్యేదాకా విశ్రమించేది లేదని, అం దరూ ఐక్యంగా వ్యవ హరించి అహర్నిశలు శ్రమించాలని టిడిపి మాచర్ల ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని తుమ్మరకోటలో పోట్ల శ్రీనివాసరావు చౌదరి ఇంట్లో వివాహ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ ధాని లేని రాష్ట్ర ప్రజల బతు కులు అగమ్య గోచరంగా తయారయ్యాయని అన్నారు. 'మీ రాజధాని ఏది?' అని ఏ విద్యార్థిని అయినా అడిగితే చెప్ప లేని పరిస్థితి ఉందని విమర్శించారు.

పశు బీమాకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - రెంటచింతల

వైయస్సార్ పశు బీమా పథకానికి పశుపోషకులు దరఖాస్తు చేసుకోవాలని పశువైద్యులు డాక్టర్ బషీర్ కోరారు. పశుపోషకులు తమ వంతు వాటాగా మూడు సంవత్సరాలకు గాను రూ.380 చెల్లించాలన్నారు ప్రమాదవశాత్తు పశువు మరణిస్తే ప్రభుత్వం ద్వారా రూ.30 వేలు అందజేస్తామన్నారు. దీనికి దరఖాస్తు చేయదలచిన వారు తమ రేషన్ కార్డు,ఆధార్ కార్డుతో పశు వైద్యశాలలో సంప్రదించాలచి చెప్పారు. రేషన్ కార్డు లేనిపక్షంలో రూ.960 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటివరకు 20 పశువులకు బీమా చేసినట్లు ఆయన వివరించారు.

ఆటంకం లేకుండా విద్యుత్ సరఫరా చేయండి

ప్రజాశక్తి-రెంటచింతల

నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేస్తేనే వివిధ రకాల పంటలు సాగు చేసే అవకాశం ఉంటుందని మండలంలోని రైతులు చెబుతున్నారు. 9 గంటల పాటు ఎటువంటి ఆటంకం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామన్న పాలకుల ప్రకటన ఆచరణలో సాధ్యం కావడం లేదని విమర్శించారు. కొందరు రైతులు ముందాడ పత్తిని సాగు చేసినా పత్తి మొక్కలు ఎండల దాటికి ఎండి పోతున్నాయని తెలుపుతున్నారు. మృగశిర కార్తె ప్రవే శించినా ఎండల తీవ్రత తగ్గలేదని ఈ విషయంలో విద్యుత్ సిబ్బంది దృష్టి కేంద్రీకరించి, ఎటువంటి ఆటంకాలు లేకుండా తొమ్మిది గంటల విద్యుత్తును అందించాలని విజ్ఞప్తి చేశారు. మండల వ్యాప్తంగా వ్యవసాయ కనెక్షన్లు 3,010 ఉన్నట్లు సమాచారం . ఈదురు గాలుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

పడకేసిన పారిశుధ్యం

- పేరుకుపోయిన చెత్త
- రోడ్లపైకి మురుగు నీరు

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు జిల్లా కేంద్రం మోర్ సెంటర్ నిత్యం ప్రజలతో రద్దీగా ఉం టుంది. ఈ ప్రాంతంలో హోటళ్లు, రెస్టారెంట్‌లు, టీ దుకాణాలతో అన్ని రకాల దుకాణాలు ఉన్నాయి. మోర్ పరిసర ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్త వ్యస్తంగా ఉంది. ప్లాస్టిక్ వ్యర్థాలతో మురుగు కాల్వ నిండిపోయింది. కాలువ లోని మురుగునీరు రోడ్డుపైకి చేరుతోంది.మురుగునీరు రోడ్డుపై నే ప్రవ హిస్తుండడంతో అటుగా వెళ్లే ద్విచక్ర వాహనదారులు, బాటసారులకు ఇబ్బందులు తప్పట్లేదు. దుకాణాల్లోకి వచ్చే వారికి ఇబ్బందికరంగా ఉందని, మురుగు నీటిని దాటుకుని రావాల్సి వస్తోందని ఆయా దుకాణాల నిర్వా హకులు చెబుతున్నారు. అపరిశుభ్రంగా ఉండటంతో పాటు దుర్గంధం వెదజల్లుతోందని, దోమలు వ్యాప్తి చెం దుతున్నాయని అన్నారు. పురపాలక శాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని దుకాణ దారులు,ప్రజలు కోరుతున్నారు.

విద్రోహం చేస్తూ విశాఖలో పర్యటనా?

కేంద్ర మంత్రి అమిత్‌షా రాకపై వామపక్షాల ఆగ్రహం - పలుచోట్ల నిరసన ప్రదర్శనలు

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్‌పై వివక్ష చూపిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలు నశించాలని, అమిత్‌షా పర్యటనను వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరు, శంకర్ విలాస్ సెంటర్‌లో నిరసన చేపట్టారు. సిపిఎం నగర కార్యదర్శి కె నళినీకాంత్, సిపిఐ నాయకులు అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు గనిరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన హామీ చట్టాలు అమలు చేయకుండా బిజెపి ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందన్నారు. 32 మంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును ఫోక్సో కంపెనీకి కారు చౌకగా అమ్మేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. విశాఖ ఉక్కును అమ్మాలని చూస్తే ఆంధ్రప్రదేశ్ ప్రజలు చూస్తూ ఊరుకోరని వామపక్ష నాయకులు హెచ్చరించారు. పెట్రోలు, డీజీలు, గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై మోయలేని భారాలు మోపారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఢిల్లీ తలదన్నే విధంగా అమరావతి రాజధాని నిర్మిస్తామని చెప్పి శంకుస్థాపన సందర్భంగా నరేంద్ర మోడీ గుప్పెడు మట్టి, చెంబు నీళ్లు తెచ్చి, రాజధాని పేరుతో ప్రజల మధ్య గొడవలు పెడుతుందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ప్రజలకు ఇంత దారుణంగా అన్యాయం చేసిన నరేంద్ర మోడీకిగానీ, అమిత్ షాకుగానీ రాష్ట్రంలో పర్యటించే నైతిక హక్కు లేదన్నారు. రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు బిజెపి ప్రభుత్వం నమ్మక ద్రోహం చేస్తున్న రాష్ట్ర అధికార, ప్రతిపక్ష వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు నోరు మెదకపోగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బాగా చేస్తుందని ప్రచారం చేయడం అంటే రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేయడమేనని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.భావన్నారాయణ, ఈమని అప్పారావు, నాయకులు బి.శ్రీనివాసరావు, ఎల్.అరుణ, కె.శ్రీనివాసరావు, షేక్.ఖాశింషహీద్, ఎస్.కార్తిక్, షేక్ ఖాశింవలి, సిపిఐ నగర కార్యదర్శి కోటా మాల్యాద్రి, జిల్లా నాయకులు ఎం.హనుమంతరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

విశాఖపట్నంలో కేంద్ర హోం మంత్రి పర్యటించడానికి నిరసిస్తూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్లో నిరసన తెలిపారు. నాయకులు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల ఫలితంగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిందని, దాన్ని అమ్మే కుట్రలు మానుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య, సీనియర్ నాయకులు జెవి రాఘవులు, పి.బాలకృష్ణ, జె.శివభావన్నారాయణ, కె.శ్రీనివాసరావు, ఎస్.గణేష్, టి హేమసుందర్‌రావు, సిపిఐ నాయకులు చిన్ని తిరుపతయ్య, వై.వెంకటేశ్వరరావు, కె.కాసియా, ఎ.ప్రభాకర్, చిన్ని సత్యనారాయణ, ఎస్‌కె.జానీ, హనుమయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

సిపిఎం, సిపిఐ రాజధాని కమిటీ, తాడేపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉండవల్లి సెంటర్‌లో నిరసన తెలిపారు. కార్యక్రమానికి సిపిఎం పట్టణ నాయకులు వి.దుర్గారావు అధ్యక్షత వహించగా రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి ఎం.రవి మాట్లాడుతూ రాష్ట్రానికి విభజన హామీలతో పాటు అన్ని విధాలా అన్యాయం చేసిన బిజెపి ప్రభుత్వం కేంద్ర హోం మంత్రి అమిత్‌సా ఏ ముఖం పెట్టుకుని ఆంధ్రాలో పర్యటిస్తారని ప్రశ్నించారు. రాజధాని అభివృద్ధికి వెనుకబడిన ప్రాంతాలకు నిధులివ్వకుండా రాష్ట్ర ప్రజలను దగా చేశారని విమర్శించారు. నూతన విద్యుత్ సంస్కరణలు, గ్యాస్, పెట్రోల్, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు కారణమైన బిజెపిని ఇంటికి సాగనంపాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు వి.వెంకటేశ్వరరావు, ఇ.రామారావు, సిహెచ్ సుందరరావు, ఎస్‌కె పీరూసాహెబ్, డి.విజయబాబు, కె.బాబూరావు, ఎ.వీరవెంకయ్య, ఎస్‌కె జానీ, వై.బర్నబస్, ఎన్.దుర్గారావు, వి.శాస్త్రి, పి.రాఘవులు, పి.వెంకటేష్, పార్ధసారధి, శేషయ్య, కె.రామకృష్ణ, డి.యోహాన్, జి.సుంకన్న పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకాని సెంటర్లో నిరసన చేపట్టగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి.సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి ఎన్.శివాజీ మాట్లాడారు. నాయకులు కె.సత్యనారాయణ, కె.రాఘవయ్య, డి.శ్రీనివాసరావు, ఎస్‌కె.బాజి, షేక్ కరీముల్లా, పి.డేవిడ్ రాజు, ఆర్.శ్రీనివాసరావు, ఆర్.కుమారి, జి.రమణ కుమార్ పాల్గొన్నారు.

కొండవీటి వాగును పట్టించుకోరా

ప్రజాశక్తి-తాడేపల్లి

తూటుకాడతో నిండిపోయి వాగు ఆనవాళ్లు కూడా కనబడకుండా గుర్రపుడెక్క విస్తరించిన నేపథ్యంలో పాలకులు కొండవీటి వాగును పట్టించుకోరా అని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు ప్రశ్నించారు. కొండవీటి వాగులో తూటుకాడ, గుర్రపుడెక్క తొలగించాలని ఆదివారం వాగు సమీపంలో నిరసన వ్యక్తం చేశారు. శివశంకరరావు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో దు:ఖదాయినిగా పేరుగాంచిన కొండవీటి వాగు మరమ్మతును ప్రభుత్వం నాలుగేళ్లుగా పట్టించుకోవడం లేదన్నారు. వాగు వల్ల సంభవించే నష్టాలు, కష్టాలకు పాలకవర్గ పార్టీలే బాధ్యత వహించాలన్నారు. తాడికొండ, మంగళగిరి నియోజక వర్గాల్లో పారుదలయ్యే కొండవీటి వాగు సమస్యను పాలకులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తాడికొండలోని లాం నుంచి ప్రారంభమయ్యే కొండవీటి వాగు కృష్ణానది వాగు హెడ్‌స్లూయిస్ వద్ద నదిలో కలుస్తుందని చెప్పారు. వాగులో గుర్రపుడెక్క, తూటుకాడ పేరుకుపోవడం వల్ల నీరు పారుదల తగ్గి వాగులోని నీరు దుర్వాసన వస్తోందన్నారు. వాగు ఎత్తిపోతల పథకం గత ప్రభుత్వ హయాంలో రూ.కోట్లతో చేపట్టినా ముంపు బారినుంచి రైతులు బయట పడలేకపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. సిఆర్‌డిఏ, ఇరిగేషన్ అధికారులు బాధ్యత మీదంటే మీదని పక్కకు తప్పుకోవడం సరికాదని, ఇప్పటికైనా స్పందించి కొండవీటి వాగులోని తూటుకాడను తొలగించాలని కోరారు. కార్యక్రమంలో రాజధాని రైతు సంఘం అధ్యక్షులు ఈశ్వరరెడ్డి, ఉండవల్లి అధ్యక్షులు బక్కిరెడ్డి, వీరాస్వామి, కె.రమేష్, బుజ్జి, పోతురాజురెడ్డి, డి.సాంబశివరావు, ఎస్‌కె పీరూసాహెబ్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న రైతులు

భవన నిర్మాణ కార్మికుల మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి : వేసవి నేపథ్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య నగర్‌లోని బత్తుల రాజు భవన్ వద్ద మజ్జిగ పంపిణీ చేశారు. సిఐటియు నాయకులు శేఖర్ మాట్లాడుతూ గత వారం నుంచి తాడేపల్లి ప్రాంతంలో 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవ్వడంతో పాటు వేడిగాలులు వీస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలో మజ్జిగ పంపిణీ చేయాలని సిఐటియు నిర్ణయించి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాహకులతో ఎంపికైన క్రీడాకారులు

పవర్‌లిఫ్టింగ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర స్థాయిలో జరిగే సీనియర్ మెన్ అండ్ ఉమెన్ పవర్ లిఫ్టింగ్ బెంచ్‌ప్రెస్ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా జట్టును ఆదివారం మంగళగిరి ఫిట్‌జోన్ జిమ్ సెంటర్లో సౌత్ ఇండియా కార్యదర్శి సకల కోటేశ్వరావు ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. మహిళల విభాగంలో ఎస్కే సబీనా, ఎస్కే రుక్సాన, బి.రేవతి, బి.చంద్రిక, నాగం జ్ఞానదివ్య, పురుషుల విభాగంలో పి.భరత్ కుమార్, జి.నాగగణేష్, జి.హేమవర్ధన్, జి.నాగేంద్రబాబు, ఎన్ఎ మోహన్, ఎ.రామకృష్ణ, కె.చరణ్, ఎల్.దినేష్, హెచ్ రమేష్ శర్మ, బెంచ్‌ప్రెస్‌లో ఎస్‌కె ఫిరోజ్, ఎస్‌కె రఫీ ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఫిట్‌జోన్ కోచ్ ఎస్‌కె సందాని పాల్గొన్నారు.

బహుమతులు ప్రశంసా పత్రాలతో విద్యార్థులు, శిక్షకులు

ప్రాచీన చిత్రకళపై శిక్షణ పూర్తి

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన లక్ష్మి కూచిపూడి నత్యకళా నికేతన్ నిర్వాహకులు వెంకటలక్ష్మి సహకారంతో వేజళ్ల వెంకట సుబ్బారావు మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారతీయ సంప్రదాయచిత్ర కళలపై అవగాహన, శిక్షణ కల్పించారు. మే, జూన్ నెలలలో గంగానమ్మపేట వేణుగోపాలస్వామి గుడి ఆవరణలో వేసవి శిక్షణా శిబిరాన్ని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత వేజళ్ల ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో వేజళ్ల నవ్య శిక్షణనిచ్చారు. ప్రాచీన చిత్ర కళలు వర్లీ, మండాల, మధుబని, జెంటాంగిల్, డూడుల్ కళలపై పిల్లలకు అవగాహన కల్పించారు. శిక్షణ అనంతరం చిత్ర కళా పోటీలను నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మల్లీశ్వరి పాల్గొని విజేతలకు బహుమతులు, శిక్షణా శిబిరంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. విద్యార్థుల్లో ఏకాగ్రతను పెంచి, మానసిక ఒత్తిడిని దూరం చేసే చిత్రకళలపై విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆమె చెప్పారు. కార్యక్రమంలో ఓంకార్ ప్రసాద్, బి.శివరామకృష్ణ, షేక్ హకింజాని పాల్గొన్నారు.

స్కేటింగ్ క్రీడాకారునికి ఎమ్మెల్యే తోడ్పాటు

ప్రజాశక్తి-తాడేపల్లి

ప్రతిభ ఉండి ఎవరూ వెనుకబడి ఉండకూడదనే ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లి డోలాస్‌నగర్‌కు చెందిన ఎం.ఆశిష్ స్కేటింగ్ షూ కొనుగోలు నిమిత్తం ఆదివారం రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. నియోజకవర్గంలో తొలిసారిగా స్కేటింగ్ నేర్చుకునే వారి కోసం స్కేటింగ్ రింక్ నిర్మించిన ఎమ్మెల్యేకు క్రీడాకారుని కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. ఆశిష్ జాతీయస్థాయి పోటీల్లోనూ 12 సార్లు ప్రథమ స్థానంలో నిలిచాడు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.డేవిడ్‌రాజు, పట్టణ కన్వీనర్ బి.వేణుగోపాలసోమిరెడ్డి, ఎం.వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

పిచ్చికుక్క దాడిలో నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల మండలం బెల్లంకొండ వారి పాలెం గ్రామంలో శనివారం రాత్రి పిచ్చి కుక్క స్వైర విహారం చేసింది నలుగురిపై దాడి చేసి గాయపరిచింది. తీవ్ర గాయాలైన వారిని మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. సంబంధిత ఇంజెక్షన్లు అందుబాటులో లేకపోవడంతో వారిని మెరుగైన చికిత్స కోసం నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు.

రైతు సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి - నరసరావుపేట

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి రైతు సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం పల్నాడు జిల్లా నరసరావుపేటలోని అవ్వారు భావన్నారాయణ భవన్లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, పోలవరం ప్రాజెక్టుతో సహా పెండింగులో ఉన్న అన్ని సాగు, తాగు నీటి పథకాలను పూర్తి చేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయాలని ,నాగార్జునసాగర్ కుడి కాలువ ఆయకట్టు పరిధిలోని మేజర్ మైనర్ కాలువలన్నింటికి మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ జూన్ 13, 14, 15 తేదీల ఎస్.ఎస్.ఎన్ కళాశాల ఆడిటోరియంలో రాష్ట్ర రైతు సమ్మేళనం జరుగుతుందని చెప్పారు. సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు వై.చెంచయ్య, ఆహ్వాన సంఘం కార్యదర్శి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ షూటింగ్ పోటీల్లో రాష్ట్రానికి బంగారు పతకం

ప్రజాశక్తి-గుంటూరు

నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కేరళలో జరుగుతున్న కుమార్ సురేంద్రసింగ్ మెమోరియల్ జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్, తాడిగడప షూటర్స్ దాయం అక్షయి, ఉమా మహేష్ బృందం 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పీప్సైట్ మిక్స్‌డ్ యూత్ విభాగంలో బంగారు పతకం సాధించింది. ఫైనల్స్‌లో 16-6 పాయింట్లతో ఎపి జట్టు ఉత్తర ప్రదేశ్‌పై బంగారు పతకం గెలుపొందారు. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పీప్సైట్ మిక్స్‌డ్ యూత్ విభాగంలో బంగారు పతకం రావటం ఇదే ప్రథమం అని తెలియజేస్తూ, అక్షయి, ఉమా మహేష్‌కు రాష్ సెక్రెటరీ రాజ్‌కుమార్, ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్ డైరెక్టర్ నాగిశెట్టి సుబ్రహ్మణ్యేశ్వరరావు, కెఎల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ డీన్ హరి కిషోర్ తదితరులు అభినందించారు.

ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత

- సభా వేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ
- 1400 మంది పోలీసులతో భారీ బందోబస్తు

బందోబస్తుకు వచ్చిన పోలీసులకు దిశా నిర్దేశం చేస్తున్న ఎస్పీ

ప్రజాశక్తి-నరసరావుపేట/క్రోసూరు

జగనన్న విద్యా దీవెన, కానుక కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా సోమవారం పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన సభా వేదిక వద్ద ఏర్పాట్లను ఎస్పీ వై రవిశంకర్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి పర్యటించే రూట్ రూఫ్ టాప్ ప్రాంతాల్లో ముఖ్యమంత్రి కాన్వాయ్, హెలిపాడ్, బహిరంగ సభ వేదిక ప్రాంగణం తదితర ప్రాంతాలలో బందోబస్తు విధులు నిర్వహించే స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు, జాగిలాలు, బాంబు స్క్వాడ్ బృందాలతో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి ఘటనలు జరగకుండా భద్రతపరంగా పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. సభకు వచ్చే ప్రజలతో పోలీసులు సున్నితంగా వ్యవహరించాలని సూచించారు. వాహనాల పార్కింగ్ ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, చేయకూడని చేయాల్సిన పనుల గురించి తెలిపారు. ఇద్దరు అదనపు ఎస్పీలు, 8 మంది డిఎస్పీలు, 41 మంది సీఐలు, 91 మంది ఎస్సైలు, 330 మంది ఏఎస్సైలు ,హెడ్ కానిస్టేబుళ్ళు,502 మంది కానిస్టేబుళ్ళు, 61 మంది మహిళా కానిస్టేబుళ్ళ,244 మంది హోంగార్డులతో కలిపి మొత్తం 1279 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బం దితో పాటు 125 మంది ప్రత్యేక బలగాల సిబ్బందితో కలిపి సుమారు 1400 మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది సమిష్టిగా విధులు నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలన్నారు. వీవీఐపిలు, వీఐపీలు సంచరించే, హెలిప్యాడ్, సభా ప్రాంగణము,రహదారి వెంబడి బందోబస్తు విధులు కేటాయించిన సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ,ఎటువంటి అవాంఛనీయ సంఘటన తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది కేటాయించిన స్థానాల్లోనే విధి నిర్వహణలో ఉంటూ, ఎక్కడైనా ఏవైనా ఇబ్బందులు తలెత్తితే పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి త్వరితగతిన సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీవీఐపి,వీఐపీ రాకపోకలు సాగించే మార్గాల్లోని గృహసముదాయాల్లోని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. అనంతరం హెలిప్యాడ్ నుండి సభ ప్రాంగణమునకు పోవు మార్గాల్లో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించి, వీవీఐపి పర్యటనకు సంబంధించి కాన్వాయ్ రిహార్సల్స్‌ను స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో క్రైమ్ అదనపు ఎస్పీ ఎస్ కె చంద్రశేఖర్, ఏఆర్ అదనపు ఎస్పి డి రామచంద్రరాజు, డీఎస్పీలు బి. ఆదినారాయణ, కె.వి మహేష్, రవిచంద్ర, పల్లపు రాజు,ఎస్.కె. షర్ఫుద్దీన్, ఏఆర్. డి ఎస్ పి చిన్నికృష్ణ, మరియు ఇతర డి ఎస్ పిలు,సీఐలు,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణా శిబిరాలు

ప్రజాశక్తి - నరసరావుపేట

నరసరావుపేట శాఖా గ్రంథాలయంలో గత 35 రోజులుగా నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరాలు ఆదివారంతో ముగిశాయి. ముఖ్య అతిథులుగా శ్రీనాథ సాహితీ పరిషత్ కార్యదర్శి స్వర్ణ చిన్న రామిరెడ్డి, వై.త్యాగరాజు, గాంధీ స్మారక సమితి అధ్యక్షులు ఈదర గోపీచంద్ పాల్గొన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు డ్రాయింగ్, పేపర్ క్రాఫ్ట్, ఆత్మరక్షణ, వ్యవసాయం,భౌగోళిక శాస్త్రం, మాట్లాడే ఇంగ్లీష్, మ్యాథమేటిక్ లో ట మొదలగు శిక్షణా తరగతులు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి యడ్లపాటి రాధ పేర్కొన్నారు. నిర్వహించిన తరగతుల పై విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చిన్న రామిరెడ్డి, త్యాగరాజు మాట్లాడుతూ పుస్తక పఠనం ప్రతి మనిషిని ఉత్తమంగా తీర్చిదిద్దుతుందని, ఆత్మ విశ్వాసం, ఆత్మ గౌరవం పెంపొందడానికి ఎంతగానో ఉప యోగపడుతుందన్నారు. పుస్తక ప్రదర్శన అనంతరం గోపీచంద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లో కూడా ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో బి.వి. హెచ్.రఘు రామ్, ఎం.కాంచన,షేక్ అబ్దుల్ రహీం, గ్రంథాలయ సిబ్బంధి పాల్గొన్నారు.

రొంపిచర్ల మండలంలోని సంతగుడిపాడు, రొంపిచర్ల శాఖా గ్రంథాలయాల్లో వేసవి శిక్షణా శిబిరాల ముగింపు సమావేశాలు నిర్వహించారు. సంతగుడిపాడు శాఖా గ్రంథాలయంలో జరిగిన ముగింపు వేడుకల్లో వివిధ పోటీల్లో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతగుడిపాడు శాఖా గ్రంథాలయం ఇన్‌చార్జ్ అధికారి కె.వెంకట్రావు మాట్లాడుతూ వేసవి శిక్షణా శిబిరములో విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్, చెస్,వంటి పోటీలు నిర్వహించామని, పర్సనాలిటీ డెవలప్ మెంట్ పై అవగాహన కలిగించామని అన్నారు. ప్రతి రోజూ నీతి కథలు చెప్పించడం, శ్లోకాలు నేర్పించడం, వివిధ అంశాలపై ప్రావీణ్యం కల్పించడం జరిగిందని అన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా చెన్నైకి చెందిన ప్రముఖ బాల సాహిత్యవేత్త డాక్టర్ బెల్లకొండ నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయవొచ్చన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు శిక్షణలో వారు నేర్చుకున్న అం శాలపై పోటీ నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్ష కార్య దర్శులు డాక్టరు పి.వి. సుబ్బారావు, డి.బుజ్జిబాబు, చిన్న మస్తాన్, న్యాయవాది బి.హనుమంతరావు, గ్రంథాలయ ఇన్‌ఛార్జి అధికారి నాగుల్ మీరావలి, సరోజిని, సాంబిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రం ఈపూరు శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం ముగిసిందని గ్రంథాలయ నిర్వాహకులు గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈపూరు బ్రాంచ్ మేనేజర్ పి.రమేష్ మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంతో విద్యార్థులకు విజ్ఞానం మెరుగుపడుతుందన్నారు. గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలపై ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, రమేష్, సిజిజిబి ఫీల్డ్ ఆఫీసర్ ఎ,రమణ రావు అందజేశారు.

ప్రజాశక్తి - క్రోసూరు

శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా మన్నెం సాంబయ్య, ఉపాధ్యాయులు సుభాని, మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెదకూరపాడు లైబ్రరీలో విద్యార్థినీవిద్యార్థులకు డిక్షనరీలు, పరీక్ష ప్యాడ్లు, కథల పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు.వేసవి శిక్షణా తరగతులు ముగింపు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లైబ్రేరియన్ కె.వాణి ఆధ్వర్యంలో జరిగింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రాధాకృష్ణ, కాత్యాయని పాల్గొన్నారు.

నరసరావుపేట శాఖా గ్రంథాలయంలో..

రొంపిచర్ల మండలంలో..

చిలకలూరిపేటలోని శాఖా గ్రంథాలయంలో..

ఈపూరు శాఖా గ్రంథాలయంలో ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

క్రోసూరు శాఖా గ్రంథాలయంలో..

పెదకూరపాడులో గ్రంథాయలంలో..

చేనేత సమస్యలపై 19న కలెక్టరేట్ల వద్ద ధర్నాలు

ఐక్య ఉద్యమాలకు రౌండ్‌టేబుల్ సమావేశం పిలుపు

సమావేశంలో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్రవ్యాప్తంగా చేనేతల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రంలో పనిచేస్తున్న చేనేత కార్మిక సంఘాల ఉద్యమ బాట పట్టాలని చేనేత ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది. మంగళగిరిలోని పోట్లాబత్తుని వెంకటేశ్వరరావు కళానిలయంలో శనివారం రాత్రి నిర్వహించిన సమావేశానికి పి.బాలకృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రజా సంఘాల నాయకులు వై.కోటేశ్వరరావు మాట్లాడుతూ చేనేత సమస్యలు తక్షణమే పరిష్కరించకుంటే 19న కలెక్టరేట్‌ల వద్ద ధర్నాలు చేస్తామని, స్పందనలో వినతిపత్రాలు ఇస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తన రూ.2.70 లక్షల కోట్ల బడ్జెట్లో చేనేతకు రూ.200 కోట్లు మాత్రమే కేటాయించగా కేంద్ర ప్రభుత్వం తన రూ.45 లక్షల కోట్ల బడ్జెట్లోనూ రూ.200 కోట్లు మాత్రమే కేటాయించి తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారని విమర్శించారు. ఈ కేటాయింపులు చేనేతకే అవమానమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూలు ధరపై సబ్సిడీ, రిబేటు, త్రిఫ్ట్‌ఫండ్, పావలా వడ్డీ వంటి పాత పథకాలను పూర్తిగా ఎత్తివేసిందని, నేతన్న నేస్తం పథకాన్ని మూడు లక్షల మంది నేతన్నలకు వర్తింప చేయకుండా కేవలం 80 వేల మందికి కుదించిందని, షెడ్డు మగ్గాలు నేతన్నలకు ఉపవృత్తుల నేత పనివారికి ఈ పథకాన్ని వర్తింపజేయడంల ఏదని అన్నారు. వీటన్నింటి నేపథ్యంలో చేనేత వృత్తి మరింత సంక్షోభంలోకి వెళ్తోందని చెప్పారు. వస్త్రాల నిల్వలు పేరుకుపోయి నేతన్నలకు పని దొరకక దుర్లభమైన జీవితం గడుపుతున్నారని తెలిపారు. ఈ సమస్యలపై చేనేత కార్మిక సంఘాలన్నీ చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఐక్యంగా ఉద్యమాల బాట పట్టాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. కలెక్టరేట్‌ల వద్ద ధర్నాలు, అధికారులకు వినతిపత్రాలతోపాటు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆర్.పరమేశ్వరరావు, పి.నాగేశ్వరరావు, జె.వరప్రసాదరావు, ఆర్.శివసత్యనారాయణ, పి.లక్ష్మణరావు, పి.నాగేశ్వరరావు, ఆర్.పూర్ణచంద్రరావు, డి.రామారావు, కె.కోటేశ్వరరావు, కె.వెంకటేశ్వరరావు, బి.మోహనరావు, బి.గిరి, డి.మల్లేశ్వరరావు, జి.వెంకటకృష్ణ, యు.దుర్గాప్రసాద్, బి.బాలేశ్వరరావు, ఆర్.నరసింహారావు, డి.ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి వినతిపత్రం

ప్రజాశక్తి - మంగళగిరి

చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావును నాయకులు కలిసి వినతిపత్రం ఇచ్చారు. చేనేత పరిశ్రమ తీవ్రమైన సంక్షోభంలో ఉందని, రాష్ట్రంలో, దేశంలోనూ ఆకలి, చావులు ఆత్మహత్యలు పెరిగిపోయాయని చెప్పారు. ఈ సమస్యల పరిష్కారం కోసం చేనేత శాఖామంత్రిని, సిఎం జగన్మోహన్‌రెడ్డిని కలిసి విన్నవించడానికి అవకాశం కల్పించాలని కోరారు. ఎమ్మెల్సీ స్పందిస్తూ ముఖ్యమంత్రి, చేనేత మంత్రికి విషయాలను తెలిసి అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నిస్తానని చెప్పారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ వైకె.మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జె.మణి, కో-కన్వీనర్లు పి.నాగేశ్వరరావు, ఆర్.పూర్ణచంద్రరావు, కె.కోటేశ్వరరావు, డి.రామారావు తేడేరు, ఆర్.పరమేశ్వరావు, జి.వెంకటేశ్వరరావు, మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మంచి సమాజానికి పుస్తకమే దిక్సూచి

- గ్రంథాలయాల్లో ముగిసిన వేసవి శిక్షణ శిబిరాలు
- పలు అంశాల్లో విద్యార్థులకు పోటీలు, బహుమతుల ప్రదానం

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో రమాదేవి, తదితరులు

ప్రజాశక్తి-తెనాలి

వేసవి సెలవులను పురస్కరించుకుని శాఖా గ్రంథాలయాల్లో నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరాలు ఆదివారంతో ముగిశాయి. గతనెల 8 నుంచి స్థానిక నెహ్రూరోడ్డులోని శాఖా గ్రంథాలయం, మండలంలోని సంగంజాగర్లమూడి శాఖా గ్రంథాలయాల్లో శిబిరాలను నిర్వహించారు. ముగింపు సందర్భంగా స్థానిక శాఖాగ్రంథాలయంలో నిర్వహించిన సభకు గ్రంథాలయాధికారి కె.రమాదేవి అధ్యక్షత వహించారు. విశ్రాంత గ్రంథాలయాధికారి ఎం.సుబ్బారావు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ శిబిరంలో విద్యార్థులకు కథలు చదవటం, వినటం, కథలు చెప్పటం, చిత్రలేఖనం వంటివి నేర్పించటం, చిత్రలేఖనంలో పోటీలు నిర్వహించటం అభినందనీయమన్నారు. విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ ఆర్.శివనాగేశ్వరరావు, ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బి.కృష్ణ, బాలసాహితీవేత్త షేక్ అబ్దుల్ హకీంజాని, జనవిజ్ఞాన వేదిక రాష్ట్రసభ్యులు షేక్ అహ్మద్ హుస్సేన్, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు. సంగం జాగర్లమూడి శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన ముగింపు సభకు గ్రంథాలయాధికారి జె.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఉపాధ్యాయులు డి.విశ్వనాథన్ మాట్లాడుతూ విద్యార్థులు వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకున్నారన్నారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాలఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు ఎన్.రామారావు, ఎ.కృష్ణ, గోవర్ధనరెడి పాల్గొన్నారు.

ముగింపు సభలో మాట్లాడుతున్న టి.పోలరాజు

ప్రజాశక్తి - తాడికొండ

సమాజానికి దిక్సూచి పుస్తకమే అని మదర్ థెరిస్సా సేవా సంస్థ అధ్యక్షులు టి.పోలరాజు అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో గత నెల 8వ తేదీ నుండి నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొని విద్యార్థులకు పుస్తక పఠన ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం బహుమతులను అందజేశారు. లైబ్రేరియన్ జి.శ్రీనివాస రావు, కె.గోపాలరావు, సిహెచ్.భాస్కర రావు. జె.సుబ్బారెడ్డి, ఎన్.సుబ్బారావు, డి.రమేష్, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముగింపు సభలో మాట్లాడుతున్న గేర మోహనరావు

ప్రజాశక్తి - పెదనందిపాడు

పుస్తక పఠనంతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, విషయ పరిజ్ఞానం పెరుగుతుందని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు జి.మోహనరావు అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా గ్రంథాలయ నిర్వహకురాలు పి.సుభాషిణి అధ్యక్షతన సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మోహనరావు మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు జి.రమేష్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా గ్రంథాలయ ప్రాధాన్యతను మరువకూడదని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. కె.పుష్పావతి, జి.సాయిబాబు, ఎ.విజేందర్‌రావు, టి.రాజబాబు, వెంకటే శ్వర్లు, మంజుల, సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు కె.రమేష్ ఉద్బోధించారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి టి.గిరిధర్ కుమార్ అధ్యక్షతన వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సభ జరిగింది. రమేష్ మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరంలో వివిధ పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి రోజూ గ్రంథాలయానికి వెళ్లి పుస్తక పఠనం చేయడం వల్లన మంచి విజ్ఞానం పొందవచ్చని చెప్పారు. గ్రంథాలయంలో కథల పుస్తకాలు, సైన్స్ తదితర పుస్తకాలు చదవడం జ్ఞాన సముపార్జనకు దోహదపడుతుందన్నారు. అనంతరం వేసవి విజ్ఞాన శిబిరంలో వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు రమేష్, గ్రంథాలయాధికారి గిరిధర్ కుమార్

రికార్డులను తనిఖీ చేస్తున్న డీఎస్పీ షేక్ మహబూబ్ బాషా

పెదనందిపాడు స్టేషన్లో డీఎస్పీ తనిఖీ

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడు పోలీస్ స్టేసన్‌ను గుంటూరు డీఎస్పి షేక్ మహబూబ్ బాషా ఆదివారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దిశ యాప్‌ను ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. రాత్రి వేళల్లో గస్తీ నిర్వహించాలని, అనుమానితుల కదలికలను పోలీసులు ఎప్పటికప్పుడు పసిగట్టాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు సిఐ ఎంవి సుబ్బారావు, పెదనందిపాడు ఎస్ఐ షేక్ అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు.

ఉచితంగా కళ్లజోళ్ల పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి రామనాధం చినకోటయ్య శివపార్వతమ్మ వృద్ధుల సేవాశ్రమంలో ఆశ్రమ అధ్యక్షుడు రామనాధం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 97వ నేత్ర పరీక్ష శిబిరం ఆదివారం జరిగింది. కళ్లజోళ్లు అవసరం ఉన్న 50 మందికి ఉచితంగా వాటిని అందించారు. పి.ప్రసాద్, డి.సాంబశివరావు, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జనసేన పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరిస్తున్న చల్లపల్లి శ్రీనివాసరావు, అమ్మిశెట్టి వాసు తదితరులు

జనసేన జెండా దిమ్మె ఆవిష్కరణ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం రాధా రంగా నగర్ లో జనసేన పార్టీ జెండా దిమ్మెను జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు ఆదివారం ఆవిష్కరించారు. తొలుత వంగవీటి మోహన రంగారావు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి ఆర్.రమ, సంయుక్త కార్యదర్శి బి.కోమలి, అధికార ప్రతినిధి డి.కిరణ్‌కుమార్, సీనియర్ నాయకులు డి.నాగేంద్రం, మండల అధ్యక్షులు ఎస్.నాగేశ్వరరావు, యువజన నాయకులు ఎస్.వెంకట్, ఎస్.రాకేష్ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ అపరకర్మశాల ప్రారంభం

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక ఐతానగర్ రజకచెరువు కూడలిలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ అపర కర్మశాల భవనాన్ని ఆదివారం ప్రారంభించారు. మాజీ కౌన్సిలర్ మునిపల్లె ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కల్లేపల్లి ఆంజనేయులు, అక్కల శ్రీరామ్ భవనాన్ని ప్రారంభించారు. తాడేపల్లి మంగళగిరి మున్సిపల్ కమిషనర్ వి.లక్ష్మీపతిరావు, కె.అశోక్‌బాబు, పి.శివనాగమల్లేశ్వరరావు, వి.రాంబాబు, బి.హిమాచలరావు, కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సిఎం పర్యటనకు సర్వం సిద్ధం

ప్రధాన వేదిక

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు మోడల్ స్కూల్ వద్ద జరిగే సిఎం బహిరంగ సభకు ఏర్పాట్లు సిద్ధమయ్యాయి, అమరావతి బెల్లంకొండ డబుల్ రోడ్డు, మాదిపాడు వద్ద కృష్ణా నదిపై వంతెన నిర్మాణం, క్రోసూరులో ఏర్పాటు చేసిన గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ శంకుస్థాపన బహిరంగ సభ వేదిక వద్ద పైలాన్ ప్రాజెక్టులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పశువుల వైద్యశాల వెనక ప్రక్కన హెలిప్యాడ్ ఏర్పాటు చేసి అక్కడనుండి మెయిన్ రోడ్డు మీదగా రెండు కిలోమీటర్ల పొడవునా భారీ కటౌట్లు, జండాలతో తోరణాలు ఏర్పాటు చేశారు, హెలిప్యాడ్ నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సులో క్రోసూరు మెయిన్ రోడ్ నుండి నాలుగు రోడ్లసెంటర్ వరకు అక్కడనుండి దొడ్లేరు రోడ్డు వైపు ప్రయాణిస్తూ మోడల్ స్కూల్ సభావేదిక వద్దకు చేరుకుంటారు, మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన విద్యా కానుకలు, గ్యాలరీని ప్రదర్శించి పక్కనే ఉన్న సభాస్థలికి వెళ్తారు. సుమారు 5000 మంది పట్టే విధంగా సభా ప్రాంగణం ఏర్పాటు చేశారు. నలువైపుల నుంచి వచ్చే వాహనాల కోసం పది పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. రూ.217 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపన చేస్తారని అధికారులు తెలిపారు. రూ.7.25 కోట్లతో పాలిటెక్నిక్ కళాశాల, సుమారు రూ.60 కోట్లతో కృష్ణానదిపై నిర్మించే బ్రిడ్జి, సుమారు రూ.150 కోట్లతో అమరావతి-బెల్లంకొండ డబుల్ లైన్ రోడ్డు కోసం సభా వేదిక వద్ద శంకుస్థాపన చేస్తారని అధికారులు తెలిపారు. సిఎం భద్రత కోసం 1500 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

నేడు కౌలురైతు సంఘం రాయబారం

మంగళగిరికి కౌల్దార్లు తరలిరావాలని రైతు సంఘం పిలుపు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

భూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలురైతులకు గుర్తింపు (సిసిఆర్‌సి) కార్డులు, ఇతర సమస్యల పరిష్కారం కోసం కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జాతాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విజయవాడ ప్రకాశం బ్యారేజీ మీదుగా మంగళగిరి సిసిఎల్‌ఎ కార్యాలయం వద్దకు జాతా సోమవారం చేరుకుంటుందని రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు జిల్లా నుంచి వచ్చే కౌలు రైతులందరూ సోమవారం ఉదయం 10 గంటలకు మంగళగిరి డాన్‌బోస్కో స్కూల్ వద్దకు చేరుకోవాలని, అనంతరం మంగళగిరి ఆటోనగర్ వద్ద ఉన్న సిసిఎల్‌ఎ కార్యాలయం వద్దకు 11 గంటలకు హాజరై, రాయబారం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమానికి కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, వివిధ జిల్లాల కౌలు రైతు సంఘాల నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు.

విత్తనాభివృద్ధిలో కీలక పాత్ర

- రైతులకు ఇతోధిక సేవలందిస్తున్నాం
- నూతనవంగడాల రూపకల్పనకు కృషి
- ప్రజాశక్తితో వ్యవసాయ విశ్వవిద్యాలయం విసి విష్ణువర్ధన్ రెడ్డి



లాంలోని ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా పరిశోధనలు, నూతన వంగడాలను రూపొందించడం, పంటలపై వస్తున్న చీడపీడల నివారణకు ఎప్పటికప్పుడు శాస్త్రవేత్తలతో అధ్యయనం జరుగుతుందని విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. 1964లో ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రారంభమైందని, 1996లో ఎన్‌జి రంగా పేరు పెట్టారని ఆయన తెలిపారు. రాష్ట్ర విభజన తరువాత 2016 మే నెలలో తెలంగాణ నుంచి ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గుంటూరుకు సమీపంలోని లాంలో ప్రారంభమైందన్న ఆయన ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలు తెలియజేశారు.

వ్యవసాయ విద్య పరంగా జరిగిన అభివృద్ధి?

దేశంలోనే మొదటిసారిగా వ్యవసాయ విద్యలో సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తున్నాం. ఈ విశ్వవిద్యాలయం కింద ఆరు ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలు, మరో ఆరు అఫిలియేటెడ్ కళాశాలలు, రెండు ఫుడ్ సైన్సు, రెండు అగ్రి ఇంజినీరింగ్, ఒక కమ్యూనిటీ హెల్త్ సైన్సుకళాశాల, 21 అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ కళాశాలలు, 71 ప్రైవేటు అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ కళాశాలలు విస్తరించి ఉన్నాయి.

పరిశోధనలు ఎలా జరుగుతున్నాయి?

ఇప్పటివరకు 479 వంగడాలు వివిధ పంటల నుంచి విడుదలయ్యాయి. ప్రధానంగా చిరుధాన్యాలు, ధాన్యం, అపరాలు, నూనెగింజలు, వాణిజ్య పంటలనుంచి ఎక్కువ వంగడాలు రూపొందించాం. 1980 నుంచి దక్షిణభారత దేశంలో మెగా వరి వంగడంగా ఉన్న బిపిటి 5204 రకం కీలక భూమిక పోషించింది. వరిలో ఉల్లుకోడును తట్టుకునే వరి వంగడం కాకతీయ, సుడిదోమను తట్టుకునే వజ్రం, మినుములో బూడిద తెగులును నిరోధించగలిగిన కృష్ణయ్య వంగడాలు తమ విశ్వవిద్యాలయం నుంచి వచ్చినవే. ప్రపంచలో చైనా తరువాత వరిలో హైబ్రిడ్స్ రకాలు రూపొందించాం. వరిలో కాటన్‌దొర సన్నాలు, సాంబ మసూరి, స్వర్ణ, విజేత, నెల్లూరు మసూరి రకాలు బాగా ప్రాచుర్యంలోకి వచ్చాయి. వీటిల్లో 74 శాతం ఉమ్మడి రాష్ట్రంలో, 26 శాతం ఇతర దేశాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. వేరుశనగలో కదిరి-6, కదిరి-7 రకాలు జాతీయ స్థాయిలో సగానికి పైగా విస్తీర్ణంలో పండిస్తున్నారు.జింక్ ఐరన్ అధికంగా ఉన్న రాగిలో ఇంద్రావతి వంగడాన్ని ప్రధాని మోడీ ఇటీవల విడుదల చేశారు.

విత్తనాభివృద్ధిలో విశ్వవిద్యాలయం పాత్ర?

దేశంలోని 15 రాష్ట్రాలకు, రాష్ట్రస్థాయిలో150 ప్రైవేటు కంపెనీలకు బ్రీడర్ విత్తనాన్ని మేమే అందిస్తున్నాం. జాతీయ స్థాయిలో వరి బ్రీడర్ విత్తనం సరఫరాలో విశ్వవిద్యాలయం 42 శాతం భాగంతో ఎంటియు 7029, ఎంపిటియు 1156, ఎంపిటియు 1001, బిపిటి 5204 తదితర రకాలను సరఫరా చేస్తున్నాం. వేరుశనగలో కె-1812,కె-6 రకం, ధరణి మొదలైన బ్రీడర్ విత్తనం సరఫరాలో జాతీయ స్థాయిలో 45 శాతం వంతు కలిగి ఉంది. గత మూడేళ్లలో 77,785 క్వింటాళ్ల బ్రీడర్ విత్తనాలను ఉత్పత్తి చేసి రాష్ట్ర, జాతీయ స్థాయి విత్తనోత్పత్తి కేంద్రాలకు విశ్వవిద్యాలయం నుంచి సరఫరా చేస్తున్నాం. నాన్ బాసుమతి ఎగుమతుల్లో ఆంగ్రూ రకాలు 33 శాతం సరఫరాతో ఏటా రూ.8,073 కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తున్నాయి.

విశ్వవిద్యాలయం విస్తరణకు చర్యలు?

ప్రస్తుతం విశ్వవిద్యాలయం పరిధిలో 13 కృషి విజ్ఞాన కేంద్రాలు, 13 ఏరువాక కేంద్రాలు ఉన్నాయి. కొత్త జిల్లాలు ఏర్పాటైన తర్వాత 26 జిల్లాల్లో ప్రతి జిల్లాలో ఈ రెండిట్లో ఏదోఒక కేంద్రం ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రంలో అన్ని రైతు భరోసా కేంద్రాలతో అనుసంధానం చేసి విశ్వవిద్యాలయం ద్వారా ఆర్‌బికేల్లో ఉన్న వ్యవసాయ, ఉద్యాన సిబ్బందికి వివిధ అంశాలపై శిక్షణిచ్చాం. ఆర్‌బికేల్లోని వ్యవసాయ, ఉద్యాన సిబ్బందికి నైపుణ్య శిక్షణ, మారుతున్న కాలమాన పరిస్థితులపై అప్‌గ్రేడ్, ఒరియంటేషన్ తరగతులు నిర్వహించాం. క్షేత్రస్థాయిలో రైతు సమస్యలకు సమాధానం ఇచ్చేందుకు వీలుగా టోల్ ఫ్రీనెంబరు 1800 425 0430 కాల్ సెంటర్‌నుప్రారంభించాం. ఆధునిక సాంకేతిక పద్ధతులు, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులపై కృషి విజ్ఞాన కేంద్రాలు, ప్రాంతీయ పరిశోధనశాలలు ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన తరగతులు నిర్వహిస్తున్నాం.

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

రమేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య విద్య

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు మెడికల్ కళాశాల ఆవరణలో ఉన్న జింకానా ఆడిటోరియం నందు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు సహకారంతో రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం 'నిరంతర వైద్య విద్యా కార్యక్రమం' నిర్వహించారు. రమేష్ హాస్పిటల్స్ చీఫ్ కార్డియాలజిస్టు డాక్టర్ పోతినేని రమేష్‌బాబు మాట్లాడుతూ గుండె జబ్బుల వైద్యంలో వైద్యులలోనే చాలా వైరుధ్యాలు,వివాదాలు చర్చలలో ఉన్నాయని శాస్త్రీయపరంగా, సాంకేతికంగా ప్రపంచ వ్యాప్తంగా గుండె జబ్బుల వైద్యంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని చెప్పారు. వైద్యులు వాటిని గురించి అవగాహన పెంచుకోవాలని, దాని ద్వారా అనిశ్చితి తొలగిపోతుందని అన్నారు. 8 అంతర్జాతీయ వైద్య సంస్థలు ఉమ్మడిగా క్యాల్షియం స్కోర్, సి.టి.కరోనరీ యాంజియోగ్రామ్ పరీక్ష ద్వారా గుండె పోటు ముప్పును కొన్నేళ్లముందే తెలుసుకోవచ్చని, దాని ద్వారా యువతలో ఆకస్మికంగా సంభవించే గుండె పోటు మరణాలను 80 శాతం నివారించవచ్చని మామూలు యాంజియోగ్రామ్ పరీక్ష ఫలితాలను బట్టి యాంజియోప్లాస్టీ చేయాలా,బైపాస్ సర్జరీ చేయాలా అని తెలుసుకోవడానికి అత్యాధునికమైన ఎఫ్.ఎఫ్.ఆర్,ఐ.ఎఫ్.ఆర్ వంటి పరీక్షా సదుపాయాలు, జన్యు పరంగా సంభవించే గుండె జబ్బులు ముందే కనుగొనే పాలిజెనిక్ స్కోర్ వంటి పరీక్షా సదుపాయాలు కూడా వచ్చాయని డాక్టర్.రమేష్‌బాబు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమాజ్యోతి మాట్లాడుతూ వైద్యులు నిరంతరం వైద్యరంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని, అప్పుడే రోగులకు శాస్త్రీయ పద్ధతుల్లో వైద్యం అందుతుందని అన్నారు. మెడికల్ కౌన్సిల్ అబ్జర్వర్‌గా హాజరైన డాక్టర్ కోట సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం వైద్యులు అత్యధిక ఒత్తిడితో పని చేస్తున్నారని, దీనివలన వారి అయుష్ణ ప్రమాణాలు మిగిలినవారితో పోలిస్తే తక్కువగా ఉన్నాయని చెప్పారు. వైద్యులు వారి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగిన కార్యక్రమంలో ప్రత్యక్షంగా 690 మంది ఆన్‌లైన్ ద్వారా 280 మంది డాక్టర్లు హాజరయ్యారు. రమేష్ హాస్పిటల్ నుంచి వివిధ సూపర్ స్పెషాలిటీల నుంచి డాక్టర్.హరిత, డాక్టర్ రామారావు, డాక్టర్ రాజారమేష్, డాక్టర్ జయరామ్ పాయ్, డాక్టర్ బికాస్ సాహు, డాక్టర్ జ్యోతి ప్రకాష్, డాక్టర్ భరత్ సిద్ధార్థ, డాక్టర్ కుమారవేలు, డాక్టర్ హరిణి, డాక్టర్ అరుణ్, డాక్టర్ సాహితి, డాక్టర్ ధరణీంద్ర, డాక్టర్ గుడారు జగదీష్, డాక్టర్ చిత్తరంజన్ సాహు, డాక్టర్ కిషోర్, డాక్టర్ శిల్ప, డాక్టర్ దినేష్, డాక్టర్ అజయ్ పవన్, డాక్టర్ నీరేన్, డాక్టర్ అనిత, డాక్టర్ బత్తిని రాజేష్, డాక్టర్ లోకేష్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఐఎంఎ ప్రెసిడెంట్ డాక్టర్ ఆవుల శ్రీనివాస్, సెక్రెటరీ డాక్టర్ వెలగా మహేష్ నిర్వహించారు. రమేష్ హాస్పిటల్స్ చైర్మన్ ఎం.ఎస్.రామ్మోహనరావు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పావులూరి శ్రీనివాసరావు, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మమత రాయపాటి, బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ డాక్టర్ కార్తీక్ చౌదరి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ పోతినేని రమేష్‌బాబు